## అధ్యాయము 18

# నిషేధించబడిన లైంగిక సంబంధములు

అధ్యాయము 18లో దేవుని ప్రజల మధ్యన పరిశుద్ధమైన జీవితమును అభివృద్ధి చేయుటకు అదనపు నియమాలు ఇవ్వబడెను. ఆసక్తికరముగా, దాదాపు పూర్తిగా లైంగిక సంబంధమును గూర్చి మాత్రమే ఇది చర్చిస్తుంది: ఇక్కడ ఇవ్వబడిన నియమాలు వావివరస తప్పడమును నిషేదిస్తాయి, ఇశ్రాయేలీయులు చేయకూడని వివిధ రకములైన వావి కార్యములను గూర్చి వివరిస్తుంది, మరియు తదుపరి ఇతర లైంగిక సంబంధములను నిషేధిస్తుంది. ఒక మనుష్యుడు ఈ క్రింది ఇవ్వబడిన వాటిలో ఒక్కరితోనైనను లైంగిక సంబంధమును కలిగి ఉండుటను నిషేధిస్తుంది.

అతని తల్లి (18:7);
తన తండ్రి భార్య (తన సవతి) (18:8);
తన సహోదరి లేదా సగము సోదరి (18:9);
తన మనుమరాలు (18:10);
తన సహోదరి (18:11);
తన తండ్రి సహోదరి, తల్లి సహోదరి (18:12-14);
తన కోడలు (18:15);
తన వదిన (18:16);
ఒక స్త్రీ *మరియు* ఆమె కుమార్తె లేదా మనుమరాలు (18:17);
ఒక స్త్రీ *మరియు* ఆమె సహోదరి (భార్య బ్రదికి యుండగా) (18:18);
కడగా ఉన్న స్త్రీ (18:19);
తన పొరుగువాని భార్య (18:20);
ఒకే లింగము కలిగిన వ్యక్తితో (18:22);
ఒక జంతువు (18:23).

సంతానమును మోలెకునకు అర్పించి దేవుని నామమును అపవిత్రపరచకూడదు అని వచనము 21లో నున్న నిషేధములు తప్ప అధ్యాయములోనున్న నియమాలన్నియు లైంగిక కార్యములకు సంబంధించినవే. సందర్భము ప్రకారము, ఈ నియమములు కూడా లైంగిక ప్రవర్తనను కలిగియున్నట్లుగా కనిపిస్తున్నాయి,

ఇశ్రాయేలీయులు ఇతర దేవతలను ఆరాధించుట తరచు ఒక వేశ్యగా చెప్పబడెను. బహుశా, సంతానమును మోలెకుకు అర్పించు కార్యము పాపసంబంధమైన లైంగిక కార్యముతో సమానముగా వీక్షించబడెను.

లేవీయకాండము నియమములు ఇశ్రాయేలీయులు నైతికముగా హద్దుమీరిన లైంగిక పాపములను గూర్చిన సాధారణ అంశముగా ఎందుకు ప్రారంభించబడెను? బహుశా ఎందుకనగా మానవుని ఉనికికి లైంగిక సంబంధము అనేది ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. లైంగికత మానవుని గూర్చి నిర్వచిస్తుంది అని చెప్పవచ్చును (ఆది. 1:27). లైంగిక పాపముల ప్రాముఖ్యతను గూర్చి బైబిల్లో చెప్పబడెను. మొదటి పాపమునకు ఫలితముగా, మానవులు తమ దిగంబరత్వమును గుర్తించారు; మరియు దిగంబరత్వము అనునది లైంగిక కార్యములతో సరితూగుతుంది. సొదొమీయులు చేసినా (ఆది. 19) మరియు ఇశ్రాయేలీయులు చేసినా (న్యాయాధి. 19), సమాజములో అవినీతి అనేది ఎల్లప్పుడు దాని లైంగిక విపరీతత్వము ద్వార చెప్పబడింది.

అందువలన, ఈ పాపములను గూర్చి ముందుగా చెప్పబడాలి ఎందుకనగా వారు దుష్ట సమాజములలో కేంద్రముగా ఉన్నారు. ఇశ్రాయేలీయులు పరిశుద్ధ జనాంగముగా మారాలంటే, చెడు లైంగిక ప్రవర్తనను తప్పుగా గుర్తించాలి. ఆమోదయోగ్యమైన లైంగిక ప్రవర్తనను ఒకప్పుడు ప్రజలు అర్థం చేసుకొని - మరియు ఈ అధ్యాయములోని నియమాలను పాటించడానికి నిర్ణయించుకొన్నారు - జీవితములోని ఇతర అంశములకు సంబంధించిన నియమాలు కూడా ఇవ్వబడెను.

అధ్యాయమును మూడు భాగములుగా విభజించవచ్చును. నియమాలు ఎవరు ఇచ్చారు మరియు వాటిని ఎందుకు గైకొనాలి (18:1-5) అని ప్రత్యేకముగా తెలియజేయు ఉపోద్ఘాతముతో మొదలౌతుంది. తరువాత ఇశ్రాయేలీయులు విధేయత చూపు నియమాలను కలిగియున్న ప్రధాన భాగము (18:6-23), మరియు ఇవి వావి సంబంధములు (18:6-18) మరియు ఇతర నిషేధించబడిన లైంగిక సంబంధములుగా (18:19-23) ఉపవిభజనగా చేయబడుతుంది. ఈ నియమములను పాటించకపోతే ఇశ్రాయేలీయులకు ఏమి సంభవిస్తుందో తెలియజేస్తూ (18:24-30) ఈ అధ్యాయము సారాంశముతో ముగుస్తుంది.

## నియమములకు మూలము మరియు కారణము (18:1-5)

**1మరియు యెహోవా మోషేకు ఈలాగు సెల విచ్చెను 2నేను మీ దేవుడనైన యెహోవానని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పుము. 3మీరు నివసించిన ఐగుప్తు దేశాచారముల చొప్పున మీరు చేయకూడదు; నేను మిమ్మును రప్పించుచున్న కనాను దేశాచారములచొప్పున మీరు చేయకూడదు; వారి కట్టడలను బట్టి నడవకూడదు. 4మీరు నా విధులను గైకొనవలెను; నా కట్టడలనుబట్టి నడుచుకొనుటకు వాటిని ఆచరింపవలెను; మీ దేవుడనగు నేను యెహోవాను. 5మీరు నాకట్టడలను నా విధులను ఆచరింపవలెను. వాటిని గైకొనువాడు వాటివలన బ్రదుకును; నేను యెహోవాను.**

దేవుడు తానే నియమాలకు మూలమని తెలియజేస్తూ లైంగిక సంబంధములకు

సంబంధించిన నియమా'లను గూర్చి ప్రకటించాడు. ఇశ్రాయేలీయులు వాటిని గైకొనుటకు గల ప్రథమ కారణమును ఆయన ప్రకటించెను: ఐగుప్తు నుండి విమోచించిన తానే వారి దేవుడు.

అధ్యాయము 18 క్రీ.పూ. రెండవ సహస్రాబ్ది నుండి హిత్తీయుల అధికార ఒప్పందము (suzerainty treaties) సూచిస్తుందని వ్యాఖ్యానకర్తలు చూపించారు.[1] ఆ ఒప్పందములు గొప్ప అధికారులకును ("పాలకుడు") మరియు దాని నియంత్రణలో ("పాలెగాడు") నున్న రాజ్యమునకును లేదా ప్రజలకును మధ్య చోటుచేసుకొంటుంది. గెలుచుకొనిన దేశము ఒప్పందము యొక్క నిబంధనలను నిర్దేశించింది. ఇటువంటి ఒప్పందము యొక్క ప్రామాణిక పద్ధతి ఏదనగా (1) ఒప్పందమును నిర్దేశించిన విజేత పేరును పేర్కొంటూ, ఒక పీఠిక; (2) రెండు వర్గముల మధ్య ఒప్పందమును జ్ఞాపకము చేయు ఒక చారిత్రాత్మక నాంది; (3) జయించబడిన ప్రజల అక్కరను పేర్కొను ఒప్పందము యొక్క నియమములు; మరియు (4) ఆశీర్వాదములు మరియు శాపములు - అనగా నియమములను గైకొనినట్లైతే ఆశీర్వాద వాగ్దానములు మరియు వాటి యెడల అవిధేయత చూపించినట్లైతే శిక్ష బెదిరింపులు. ఇతర అంశములు (ఒప్పందము ఎక్కడ చేయబడుతుందో అను ఒక ప్రకటన వంటివి) కూడా చేర్చబడతాయి.

ఈ అధ్యాయము ఆ పద్ధతిని అనుసరిస్తుంది. (1) ఇది నియమములను (ఒప్పందము) చేసిన వ్యక్తిని గుర్తిస్తుంది: దేవుడు తానే (18:2). (2) ఈ సార్వభౌమునికి మరియు నియమములు ఇవ్వబడిన వారికి మధ్యగల గత చరిత్రను గుర్తిస్తుంది: దేవుడు వారిని ఐగుప్తు నుండి తీసుకువచ్చెను (18:3). (3) నిబంధనలలో (ఒప్పందము) కనుగొనబడిన నియమములు జాబితాగా చెప్పబడెను. అవి విస్తృతమైన సాధారణ వాక్యముగా ప్రదర్శించబడెను (18:3-5) మరియు తదుపరి వివరణాత్మక శాసనములు ఇవ్వబడ్డాయి (18:6-23). (4) ఆశీర్వాదములు మరియు శాపములు ఇవ్వబడ్డాయి. ఆశీర్వాదములు వచనము 5లో ("వాటిని గైకొనువాడు వాటివలన బ్రదుకును") మరియు శాపములు వచనములు 28 మరియు 29లో ("దేశము నిన్ను వెళ్లగ్రక్కివేయును . . . ప్రజలలో నుండి కొట్టివేయబడుదురు") చెప్పబడెను.

ఈ పోలిక సరైనదైన లేదా లేకపోయినా, దేవునికి మరియు ఇశ్రాయేలీయులకు మధ్యనున్న నిబంధన దేవుడు ఇశ్రాయేలీయుల కొరకు చేసిన మంచి కార్యములపై ఆధారపడి ఉన్నదన్న మూల సత్యమును పునరావృతం చేస్తుంది. ఇది ఇశ్రాయేలీయుల పరిపూర్ణ విధేయతను కోరుతుంది, విధేయతకు దీవెనలను మరియు అవిధేయతకు నాశనమును వాగ్దానము చేస్తుంది.

**వచనములు 1, 2.** లైంగిక సంబంధమును గూర్చిన ఈ సందేశమును **యెహోవా మోషేకు** చెప్పెను గనుక మోషే దానిని ప్రజలకు చెప్పవలెను. అన్నింటిలోకెల్లా అతి ప్రాముఖ్యమైన సత్యముతో మొదలౌతుంది: "యెహోవా" (יהוה, *యెహోవా*) ఆంగ్లములో "యెహోవా" అని చదువబడు ఆయన వ్యక్తిగత పేరును ఉపయోగించి **నేను మీ దేవుడనైన యెహోవాను** అని చెప్పెను.

క్రింది ఇవ్వబడిన చట్టపరమైన విషయములలో ఈ ప్రకటన పదే పదే ప్రకటించబడెను (18:1-6లో నాలుగు మారులు మరియు 18:21 మరియు 18:30లో

రెండు మారులు). ఈ నియమములు ప్రపంచములోని ఉన్నత అధికారియైన దేవుని నుండి వచ్చెను మరియు ఆయన యొక్క వ్యక్తిత్వమును ప్రతిబింబించును అను సత్యమును అవి ప్రకటిస్తాయి. దేవుని నియమముల యెడల అవిధేయత చూపినవాడు అయన దైవిక అధికారమును ప్రక్కనపెట్టి ఆయన పరిశుద్ధ ప్రవర్తనను అసహ్యించుకొనును. లేవీయకాండములో ఉన్న నియమములన్నియు దేవుని పరిశుద్ధతపై ఆధారపడియున్నవని మరియు ఇశ్రాయేలీయులను పరిశుద్ధపరచుటకై అవి చేయబడినవనియు అని చెప్పబడిన మాటలను మొదట వినువారికి అవి జ్ఞాపకము చేస్తాయి. చివరకు, నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు . . . నేను మీకు దేవుడనైయుండుటకు ఐగుప్తుదేశములోనుండి మిమ్మును రప్పించిన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులు కావలెను (11:44, 45) అని ఆయన చెప్పెను. ఈ నియమముల యెడల విధేయత చూపుట అనునది ఇశ్రాయేలీయులను పరిశుద్ధపరచుటలో తోడ్పడుతుంది.

**వచనము 3.** ఇశ్రాయేలీయులు ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదు అని చెప్పుచూ అధ్యాయములోని సందేశము మొదలౌతుంది. ఇతర రాజ్యముల మార్గములో నడువకూడదని వారికి హెచ్చరించబడెను - వారు ఇటీవల విడచి వచ్చిన **ఐగుప్తు** దేశమైన, లేదా **కనాను దేశములో** వారు ఎదుర్కొను రాజ్యములైన (18:24 చూడండి). హెబ్రీ వాక్యసమూహముగా అనువదించబడిన **ఐగుప్తు మరియు కనాను దేశాచారముల చొప్పున మీరు చేయకూడదు అనగా** అక్షరార్థంగా ఐగుప్తీయుల మరియు కనానీయుల "దేశాచారముల చొప్పున నీవు చేయకూడదు" అని అర్థము.

వచనము 3లో ఉన్నటువంటి ప్రాముఖ్యమైన సత్యమేదనగా దేవుని ప్రజలు ప్రత్యేకించబడినవారు; వారు "సమస్తదేశ జనులలో దేవుని యొక్క స్వకీయ సంపాద్య మగుదురు" (నిర్గమ. 19:5). గనుక, వారు ప్రత్యేకముగా ఉండాలి. వారు ఐగుప్తీయుల దేవతలను లేదా కనానీయుల దేవతలను ఆరాధించకూడదు, వారు ఐగుప్తీయుల మరియు కనానీయుల దేశాచారములను అనుసరించకూడదు. **మీరు వారి దేశాచారముల చొప్పున చేయకూడదు అనగా** "నీవు వారి ఆచారములను అనుసరించకూడదు లేదా వారి విలువలను అనుసరించి నీవు జీవించకూడదు."

**వచనము 4.** ఐగుప్తీయుల లేదా కనానీయుల "ఆచారములను" అనుసరించుటకు బదులుగా ఇశ్రాయేలీయులు యెహోవా యొక్క ఆజ్ఞలను అనుసరించాలి. ఆయన పాఠకులు అర్థం చేసుకొన్నారనిన నిశ్చయత కొరకు దేవుడు వాటిని పదే పదే తెలియజెప్పెను. ఆయన ప్రజలు (ఆయన) **విధులను గైకొనవలెనని** మరియు (ఆయన) **కట్టడలను అనుసరించి** నడుచుకొనవలెనని ఆయన చెప్పెను. మరో మాటలలో, వారు **వాటి ప్రకారముగా జీవించవలెను,** లేదా, అక్షరార్థంగా, "వాటిలో నడవాలి." ఎందుకు? ఎందుకనగా దేవుడు (వారి) **దేవుడైన యెహోవా**!

**వచనము 5.** వారు యెహోవా యెడల విధేయత చూపితే, ఫలితము ఏమిటి? అధ్యాయము యొక్క ఉపోద్ఘాతములోని చివరి వచనము ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తుంది. వారు ఆయన **విధులను** మరియు కట్టడలను గైకొనినట్లైతే, వారు ఆశీర్వదించబడతారు, వాటిని **గైకొనినవాడు బ్రదుకును.** ఈ వచనములో "బ్రదుకుట"

అనగా మరణమునకు విరుద్ధముగా *కేవలము* సజీవముగా ఉండడం మాత్రమే కాదు. దేవుని చిత్తమును జరిగించు ఇశ్రాయేలీయులవలె జీవితములో మంచి యీవులతో ఇశ్రాయేలీయులు దీవించబడతారని సూచిస్తుంది. ఆయన ప్రకటనలోని ప్రాముఖ్యమైన సత్యమును ప్రకటిస్తూ ఆయన ఆజ్ఞను పాటించుట ఎంత ప్రాముఖ్యమైనదో దేవుడు మరల ఒత్తి చెప్పెను: **నేను యెహోవాను** అని ఆయన చెప్పెను.

## రక్తసంబంధులతో లైంగిక సంబంధములు నిషేధించబడెను (18:6-18)

**6మీలో ఎవరును తమ రక్తసంబంధుల మానాచ్ఛాదనమును తీయుటకు వారిని సమీపింపకూడదు; నేను యెహోవాను. 7నీ తండ్రికి మానాచ్ఛాదనముగా నున్న నీ తల్లి మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె నీ తల్లి; ఆమె మానాచ్ఛాదనమును తీయకూడదు. 8నీ తండ్రి భార్య మానాచ్ఛాదనమును తీయకూడదు; అది నీ తండ్రిదే. 9నీ సహోదరి మానాచ్ఛాదనమును, అనగా ఇంటిలో పుట్టిన దేమి వెలుపట పుట్టినదేమి నీ తండ్రి కుమార్తెయొక్క యైనను నీ తల్లి కుమార్తెయొక్కయైనను మానాచ్ఛాదనమును తీయకూడదు. 10నీ కుమారుని కుమార్తె మానాచ్ఛాదనము నైనను కుమార్తె కుమార్తె మానాచ్ఛాదనమునైనను తీయ కూడదు; అది నీది. 11నీ తండ్రివలన పుట్టిన నీ తండ్రి భార్య కుమార్తె నీ సహోదరి; ఆమె మానాచ్ఛాదనమును తీయకూడదు. 12నీ తండ్రి సహోదరి మానాచ్ఛాదన మును తీయకూడదు. ఆమె నీ తండ్రి రక్తసంబంధి. 13నీ తల్లి సహోదరి మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె నీ తల్లి రక్తసంబంధి. 14నీ తండ్రి సహోదరుని మానాచ్ఛాదనమును తీయకూడదు, అనగా అతని భార్యను సమీపింపకూడదు; ఆమె నీ పినతల్లి. 15నీ కోడలి మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె నీ కుమారుని భార్య, ఆమె మానాచ్ఛాదనమును తీయ కూడదు. 16నీ సహోదరుని భార్యమానాచ్ఛాదనమును తీయకూడదు; అది నీ సహోదరుని మానము. 17ఒక స్త్రీ మానాచ్ఛాదనమును ఆమె కుమార్తె మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె కుమారుని కుమార్తె మానాచ్ఛాదనము నైనను ఆమె కుమార్తె కుమార్తె మానాచ్ఛాదనమునైనను తీయుటకు వారిని చేర్చుకొనకూడదు; వారు ఆమె రక్తసంబంధులు; అది దుష్కామప్రవర్తన. 18నీ భార్య బ్రదికి యుండగా ఆమెను పీడించుటకు ఆమె సహోదరి మానా చ్ఛాదనమును తీయుటకు ఈమెను ఆమెతో పెండ్లిచేసి కొనకూడదు.**

ఆయన "విధులను" మరియు "కట్టడలను" గైకొనవలెనని దేవుడు ప్రకటించాడు. రక్తసంబంధులతో లైంగిక సంబంధమును నిషేధిస్తూ ఇశ్రాయేలీయులు పాటించవలసిన కొన్ని ప్రత్యేకమైన నియమములను చెప్తూ ఆయన ఈ సాధారణ ప్రకటనను అనుసరించెను.

ఈ నియమములలోని మొదటి మరియు ప్రధాన భాగము వావి లైంగిక సంబంధములను నిషేధిస్తుంది. "వావి," నియమము లేదా ఆచారము ద్వారా సన్నిహిత రక్తసంబంధుల మధ్య నిషేధించబడిన వైవాహిక బంధము. ఈ పాపమును "రక్త సంబంధుల" మధ్య లైంగిక సంబంధము అని వాక్యభాగము సూచిస్తుంది.

కాలానుక్రమముగా మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేకమైన సమాజములు విభిన్నంగా నేరములను నిర్వచించినప్పటికీ వావిని (రక్త సంబంధుల మధ్య లైంగిక సంబంధమును) తప్పుగా పరిగణిస్తాయి. ఈ తరువాత వచ్చు వచనముల యొక్క ఉద్దేశము వావి లైంగిక సంబంధములు తప్పు అని ప్రకటించుటగాక ఏ అనుబంధాలు తప్పుగా పరిగణించబడాలో తెలియజేయునదిగా ఉంది.

అయినప్పటికీ, ప్రతి విధమైన తప్పుడు సంబంధము పేర్కొనబడలేదు. వాస్తవానికి, తండ్రి మరియు అతని కుమార్తెకు మధ్య లైంగిక సంబంధమును వాక్యభాగము నిషేధించడం లేదు. దీనిని చెప్పకపోవడమునకు గల కారణము ఏమనగా తండ్రి మరియు కుమార్తెలకు మధ్య లైంగిక సంబంధమును గూర్చి ప్రతియొక్కరికి తెలుసు మరియు వారు దానిని అంగీకరించరు. గనుక, ఆ పాపమును గూర్చి ఇక్కడ చెప్పడం అంత అవసరం కాదు. "లోతు కుమార్తెలను గూర్చిన కథనము (ఆది. 19:31-38), సొదొమ వంటి ప్రవర్తన గర్హనీయమైనదిగా స్పష్టముగా సూచిస్తుందని" చెప్తూ John M. Sprinkle ఈ ఆలోచనను అంగీకరించెను. "రక్తసంబంధులతో లైంగిక సంబంధము నిషేధమును (*సెయిర్ బెసారో;* లేవీ. 18:6), గూర్చి సర్వసాధారణమైన విషయాలలో అత్యంత స్పష్టమైన విషయాలు కూడా కప్పబడతాయి" అని ఆయన చెప్పారు, ఇది మరొక చోట కూడా చెప్పబడెను (లేవీ. 21:2-3), ఒకని తల్లి, సహోదరి మరియు కుమార్తె గూర్చి చెప్పబడెను."[3] నిషేధించబడిన సంబంధములలోని ప్రత్యేక సందర్భాలను ఒక ప్రాతినిధ్యముగా భావించాలి. ఈ సందర్భాలలో - మరియు వీటివలె ఇతర సందర్భాలు, స్పష్టమైన కుటుంబ సంబంధములతో సహా - ఇశ్రాయేలీయుడు రక్త సంబంధునితో లైంగిక సంబంధమును పెట్టుకోకూడదు.

ఈ వావి దాదాపు విశ్వవ్యాప్తంగా నిషేధించబడి చర్చాంశనీయముగా ఎందుకు ఉంది? ఒక వాస్తవం నిజమైనది: సన్నిహిత కుటుంబాల మధ్య వివాహమును చేసుకొను ఆచారమును పాటించుట సమాజమునకు హానికరంగా ఉంటుంది.[4] ఇతర విషయాల్లోవలె, ఈ విషయములో, పంచ గ్రంథములలో ఉన్నటువంటి నియమాలు ఇశ్రాయేలీయులకు ఆశీర్వాదం, ఎందుకనగా వావి ద్వార వచ్చు సమస్యలను అవి అడ్డుకొన్నాయి గనుక. అయితే, లేవీయకాండము 18లో రక్తసంబంధుల మధ్య లైంగిక బంధము ఎందుకు నిషేధించబడెనో చెప్పబడలేదుగాని, ఇశ్రాయేలీయులు అనుసరించకూడని ఇతరుల చేత అది అనుసరించబడిందని సూచిస్తుంది మరియు అది దేవుని పరిశుద్ధ నియమములకు సరిపడనిది అని సూచిస్తుంది.

**వచనము 6.** నిర్దిష్ట నిషేదము కలిగియున్న నియమమును గూర్చి ఒక విధమైన అంశముతో ప్రారంభమౌతుంది - ప్రత్యేకమైన విధుల చేత వివరించబడిన మరియు విస్తృతపరచబడిన ఒక సాధారణ చట్టం: **మీలో ఎవరును తమ రక్తసంబంధుల మానాచ్ఛాదనమును తీయుటకు వారిని సమీపింపకూడదు.** "మానాచ్ఛాదనమును తీయుట" అనగా లైంగిక సంబంధము కలిగియుండను గూర్చిన ఒక సభ్యోక్తి (యెహె. 16:36; 23:18 చూడండి), గనుక ఈ వాక్యభాగములోని విధులు "రక్త సంబంధునితో" లైంగిక సంబంధమును ఇశ్రాయేలీయులకు నిషేదిస్తాయి. ఇది వావివరస తప్పడము వంటి వివాహాలను నిషేధిస్తుంది.

మునుపటి పంచ గ్రంథములను తెలిసిన వారు ఇక్కడ నిషేధించబడిన ఆచారముల

కొన్నిటితో పితరులు సంబంధం కలిగియున్నారని జ్ఞాపకం చేసుకొంటారు. ఉదాహరణకు, అబ్రాహాము తన సగం సహోదరిని వివాహము చేసుకొనెను (ఆది. 20:12); యాకోబు ఒకేసారి ఇద్దరు సోదరీలను వివాహము చేసుకొనెను (మొదటగా ఆయన సొంత ఆలోచనవలన కాకపోయినా; ఆది. 29:15-30). దేవుడు మునుపు ఏర్పాటు చేసుకొనిన పితరులను ఖండించు నియమాలను సీనాయి యొద్ద ఎందుకు ఇస్తాడు? ఒక వివరణ ఏదనగా లేవీయకాండము 18లోని నియమాలు ఎల్లప్పుడు మనుగడలోనే ఉన్నాయి గాని పితరులు వాటి ఆచరించుటలో విఫలమైయ్యారు. వారు కేవలము మానవమాత్రులుగా ఇది చూపిస్తుంది. మరొక అవకాశము ఏదనగా, దేవుడు ఈ సందర్భములో క్రొత్త నియమాలను ఇచ్చాడు, బహుశా ధర్మశాస్త్రము ఇవ్వబడక మునుపు ఉన్నటువంటి వావి సంబంధముల ద్వార వచ్చియుండవచ్చు.

18:6-18లోని నియమాలలో, ఒకరు లైంగిక సంబంధములకు పాల్పడిన వారిలో కొందరు నిజముగానే "రక్త" సంబంధులు కాదని ఈ పదము యొక్క సాధారణ అర్థం. నియమములో చెప్పబడిన వ్యక్తులకు జన్యుపరముగా సంబంధము లేదు. ఉదాహరణకు, సవతి చెల్లి, వాస్తవానికి తన తల్లి రక్తముతో సంబంధము గలది కాదు. అప్పుడు ఈ వచనముల యొక్క ఒక ప్రథమమైన ఉద్దేశము ఏమనగా "రక్తము సంబంధమును" గూర్చి నిర్వచించడం. సన్నిహితమైన, వివాహము చేసుకొనిన లేదా రక్త సంబంధియైన స్త్రీని గూర్చి కూడా తెలియజేస్తుంది. ఆమెతో లైంగిక సంబంధము అనేది చట్టానికి విరుద్ధం. మరొకమారు, **నేనే యెహోవాను** అని చెప్పుచు ఆయన యొక్క మాటలకు ప్రాముఖ్యత నిచ్చెను.

క్రింది ఇవ్వబడిన వచనములు నిషేధించబడిన తొమ్మిది లైంగిక సంబంధములను వివరిస్తుంది. వీటిలో చాలావరకు అధ్యాయముల 20లోని నిషేధములలో ఉన్నాయి, సాధారణంగా ఇవి నియమాలను ఉల్లంఘించినందున వెలతో పాటుగా పేర్కొనబడ్డాయి.

**వచనములు 7, 8.** *ఒకని తల్లి లేదా సవతి తల్లితో లైంగిక సంబంధము* (20:11; ద్వితీ. 22:30; 27:20). మొదట నిషేధించబడిన కార్యమేదనగా ఒకని **తల్లితో**[6] లైంగిక సంబంధము కలిగి ఉండడం. ఒక వ్యక్తి అలాచేస్తే, (తన) **తండ్రి మనాచ్ఛాధనము తీసినదానితో** సమానము. తల్లి యొక్క వ్యక్తి తండ్రిలో భాగమని ఈ భాష సూచిస్తుంది (ఆది. 2:23, 24).

సొంతతల్లి కాని **తండ్రి భార్య** విషయములో కూడా ఇది నిజము. అన్వయము ఏమనగా ఈ పదసమూహములో మాట్లాడబడిన స్త్రీ సవతి తల్లి. బహుభార్యత్వం కలిగిన వివాహములో ఈమె కూడా ఒక భార్య (ఆది. 35:22; 49:4 చూడండి). మరొక దృష్టి ఏమనగా పురుషుడు తల్లి చనిపోయెను లేదా పరిత్యజించెను మరియు అతని తండ్రి మరల వివాహము చేసుకొనును (1 కొరింథీ. 5:1). ఒకని సవతి తల్లి, అతని తల్లివలె, అతని తండ్రితో బాగా కలిసిపోయెను గనుక ఆమెతో లైంగిక సంబంధము కలిగియుండడం అనేది అతనికి పాపము.

**వచనము 9.** *సహోదరితో లేదా సగము సహోదరితో లైంగిక సంబంధము కలిగి ఉండుట* (20:17; ద్వితీ. 27:22 చూడండి). తరువాత దేవుడు, ఆమె అతని **తండ్రి కుమార్తె**యైనను లేదా అతని **తల్లి కుమార్తె**యైనను సరే అతని **సహోదరితో** లైంగిక సంబంధము కలిగియుండుటను నిషేధించెను. "తండ్రి కుమార్తె" అను వ్యక్తీకరణము

సహజముగా పరిపూర్ణముగా సహోదరి అని తెలియజేస్తుంది, చెప్పబడిన సహోదరుడి యొక్క తల్లి, తండ్రి ఒక్కరే. విరుద్ధంగా, "తల్లి కుమార్తె" అనగా అతని తల్లి కుమార్తె గాని తండ్రి వేరు. ఊహించబడిన పరిస్థితి ఏమనగా చెప్పబడిన వ్యక్తి యొక్క తండ్రి కుమార్తెను కలిగియున్న ఒక విధవరాలను వివాహము చేసుకొని తదుపరి ఇద్దరు కలసి కుమారుడుకు జన్మనివ్వడం. అలాంటి సందర్భములో, కుమారుడు తన తల్లి కుమార్తెను అతని సహోదరిగా భావించాలి మరియు ఆమెతో లైంగిక సంబంధము పెట్టుకోకూడదు.

**ఇంటిలో పుట్టినదేమి వెలుపట పుట్టినదేమి** అను పదసమూహము వివిధ రకాలుగా అనువదించబడింది. ఒకని సగము సహోదరి మరొక కుటుంబములో జన్మించినప్పటికీ, ఆమె అతని సహోదరిగానే భావించబడాలను అర్థమునిస్తుంది; గనుక అతడు ఆమెతో లైంగిక సంబంధమును పెట్టుకోకూడదు మరియు వివాహము చేసుకొనకూడదు. Gordon J. Wenham ద్వారా చెప్పబడిన మరొక అవకాశము ఏమనగా, కుమార్తెను కలిగియున్న విధవరాలు తన కుమార్తెను కుటుంబముతో విడచిపెట్టి క్రొత్త భర్తతో నివసించుటకు వెళ్లిన పరిస్థితిని ధర్మశాస్త్రము ఊహిస్తుంది. అలాంటి పరిస్థితిలో, ఆ కుమార్తె వేరైన కుటుంబములో పెంచబడినప్పటికీ, రెండవ భర్తకు భార్యయైన తన తల్లి కుమారుడికి భార్యగా ఉండే అర్హతను పొందలేదు.[7] REBలో ఉన్నటువంటి అనువాదము ఈ అనువాదమును అంగీకరిస్తుంది: "నీ తండ్రి కుమార్తెతోనైనను లేదా నీ తల్లి కుమార్తెతోనైనను యింటిలో పుట్టినదేమి వెలుపట పుట్టినదేమి ఆమెతో లైంగిక సంబంధము కలిగి ఉండకూడదు; నీవు వారికి సిగ్గును తీసుకురాకూడదు."

**వచనము 10.** *మనుమరాలితో లైంగిక సంబంధములు.* మనుమరాలితో లైంగిక సంబంధము కూడా నిషేధించబడింది, ఆమె ఒక కుమారుడి లేదా కుమార్తె బిడ్డయైనను. ఇవ్వబడిన కారణం ఏదనగా తాతకు మరియు మనుమరాలికి మధ్య ఉన్నది చాల సన్నిహితం ఆ సన్నిహితం సిగ్గుపరుస్తుంది. వాస్తవానికి, మనుమరాలితో లైంగిక సంబంధమును దేవుడు నిషేధించెను ఎందుకనగా ఆమె **మానాచ్ఛాదనము నీది.** అలాంటి సందర్భములో చెప్పబడుచున్న వ్యక్తి లైంగిక సంబంధము పెట్టుకోవడమంటే - అది అవినీతి మరియు అసహ్యమైనది.

**వచనము 11.** *ఒకని సవతి తల్లితో లైంగిక సంబంధములు.* చట్ట విరుద్ధంగా లైంగిక సంబంధములను గూర్చిన మరొక వర్గీకరణ అర్థం చేసుకోవడానికి చాల కష్టం. **నీ తండ్రి భార్య కుమార్తె నీ సహోదరి** అను పదసమూహము సవతి తల్లి కుమార్తెను సూచించుటకు జాగ్రత్తగా యేర్పరచబడెను, ఎందుకనగా అది "నీ తల్లి కుమార్తెను" గూర్చి మాట్లాడడం లేదు. అయితే, ఈ కుమార్తె **తండ్రివలన పుట్టినది** అని చెప్పబడింది. ఈ పదములను అక్షరార్థంగా తీసుకొనినట్లైతే, ఆమె పరిపూర్ణ లేదా సగము సోదరి కావచ్చు; కాని అది విషయమైతే, ఈ విధికి చెప్పవలసిన అవసరం లేదు, ఎందుకనగా వచనము 9 అప్పటికే సహోదరితో లైంగిక సంబంధమును నిషేధిస్తుంది. అనువదించబడిన "తండ్రివలన పుట్టిన" అను పదసమూహమును వేరుగా అర్థం చేసుకొనుట ద్వారా కష్టమును తొలగించవచ్చు. పదసమూహము యొక్క మంచి అనువాదము ఏమనగా అది "నీ తండ్రి వలన పుట్టిన" అని అర్థం రాదు గాని "ఒకని తండ్రి యొక్క విస్తరించబడిన కుటుంబము నుండి వచ్చిన" అనిన అర్థం వస్తుంది. ఇది నిజమైతే, ఒకని తండ్రి యొక్క

విస్తరించబడిన సవతి సహోదరితో వివాహము లేదా లైంగిక సంబంధము నిషేధించబడింది.

**వచనములు 12-14.** *తండ్రి సహోదరితో లైంగిక సంబంధములు* (20:19, 20 చూడండి). తరువాత నిషేధించబడిన చర్య ఏమనగా అత్తతో లైంగిక సంబంధము, ఆమె అతని **తండ్రి సహోదరి**యైనను, అతని **తల్లి సహోదరి**యైనను లేదా అతని **తండ్రి సహోదరుడి** యొక్క భార్యయైనను సరే. మొదటి రెండు సందర్భములలో, ఆంటి ఒకరి తల్లిదండ్రుల రక్తసంబంధి, మరియు అందువలన అతని సొంత రక్తసంబంధి. మూడవ సందర్భములో, ఒక స్త్రీకి తన మామతో (రక్తసంబంధి)ఉన్న సంబంధము, నియమములు ఎవరిని గూర్చి చెప్పబడినవో ఆ వ్యక్తికి ఆమె రక్త సంబంధి అవుతుంది. "మేనల్లుడు తన అత్త యొక్క భర్త బ్రదికియున్నప్పుడు ఆమెను వివాహము చేసుకొనకూడదు, మరియు అతని మామ చనిపోయిన పిమ్మట కూడా అతడు అతని అత్తను వివాహము చేసుకొనకూడదు"[9] అని చెప్పబడెను.

**వచనము 15.** *ఒకని కోడలుతో లైంగిక సంబంధములు* (20:12 చూడండి). అప్పుడు తన **కోడలితో** లైంగిక సంబంధమును దేవుడు నిషేధించాడు. ఇతర సందర్భములవలె, పాల్గొనిన వ్యక్తి తనతో కూడా లైంగిక సంబంధములో పాలుపొందుటకు తన కోడలిని బలవంతము చేయు అధికారము అతనికి ఉండవచ్చును; కాని అలాంటి చెడ్డ కారణమును బట్టి అతడు తన అధికారమును ఉపయోగించడు. ఆమె యొక్క సమగ్రతను గౌరవిస్తూ, అతడు తన సొంత శరీరమునకు మరియు రక్తమునకు - అతని కుమారుడికి గౌరవమిచ్చును.

**వచనము 16.** *ఒకరి వదినతో లైంగిక* సంబంధములు (20:21 చూడండి). ఒకరు లైంగిక సంపర్కము చేయకూడని వ్యక్తుల యొక్క ఈ జాబితా, వదినతో **(సహోదరుని భార్య)** లైంగిక సంబంధము కలిగియుండకూడదను ఆదేశముతో ముగుస్తుంది. మరల, ఇవ్వబడిన కారణం ఏదనగా ఆమె ఒకరి సహోదరుడితో వివాహము చేసుకొనుటవలన ఆమె కుటుంబములో భాగముగా ఉంటుంది, గనుక రక్త సంబంధి. ప్రతిఫలంగా, నియమమేదనగా సోదరుడు ఆమెను వివాహము చేసుకొనకూడదు.

తరువాత ద్వితీయోపదేశకాండము 25:5-10లో కనుగొనబడిన ధర్మశాస్త్రము నేడు "లేవిరేట్ నియమము"[10]గా తెలియబడింది, మొదటి చూపులో ఇది ఈ విధికి విరుద్ధంగా కనిపిస్తుంది. ఒక వారసుడిని ఇవ్వకుండానే తన సోదరుడు మరణించినట్లైతే, అతని భార్యను వివాహము చేసుకొనవలసిన అవసరత ఉంది. తదుపరి, ఒక ఒడంబడిక ఏమనగా వారిద్దరి కలయికతో పుట్టిన బిడ్డ చనిపోయిన సోదరుడి బిడ్డగా పరిగణించబడాలి, మరియు చనిపోయినవానికి సంబంధించిన ఆస్తికి ఇతడు వారసుడు. ఈ రెండు నియమాలకు గల స్పష్టమైన వ్యత్యాసము ఏమనగా లేవీయకాండము నియమము జీవించుచున్న సోదరుడిని గూర్చి మాట్లాడుతుంది, ద్వితీయోపదేశకాండము యొక్క నియమము చనిపోయిన సహోదరుడిని గూర్చి మాట్లాడుతుంది. కాబట్టి, లేవీయకాండములో ఉన్న నియమముల ప్రకారము, ఒక వ్యక్తి తన భార్యను పరిత్యజించినట్లైతే, అతని సోదరుడు ఆమెను వివాహము చేసుకొనకూడదు.[11] మరొక ప్రక్క, వారసుడిని ఇవ్వకుండా ఒకరి సోదరుడు చనిపోయినట్లైతే, విధవరాలను అతడు వివాహము చేసుకోవాలి తద్వారా అతని

సోదరుడి పేరు కొనసాగుతుంది.

**వచనము 17.** *ఒక స్త్రీతో లేదా ఆమె కుమార్తెతో లేదా ఆమె మనుమరాలితో లైంగిక సంబంధములు* (20:14 చూడండి). **ఒక స్త్రీతో** మరియు **ఆమె కుమార్తెతో** లేదా ఒక స్త్రీ లేదా ఆమె మనుమరాలుతో **(కుమారుని కుమార్తెయైనను** లేదా **కుమార్తె కుమార్తెయైనను)** లైంగిక సంబంధము దేవుడు నిషేధించెను. బహుశా, ఒక స్త్రీతో మరియు ఆమె కుమార్తెతో లేదా మనుమరాలితో ఒకేసారి (ఒకసారి ఒకరితో మరొకసారి మరొకరితో వివాహము చేసుకొనుట కంటే) లైంగిక సంబంధమును ఈ ధర్మశాస్త్రము నిషేధిస్తుంది. (పాత నిబంధన కాలములో, ప్రారంభము నుండి కూడా ఆయన ప్రణాళిక అనేది ఒక పురుషుడికి ఒకే భార్య అనే ఆలోచనయైనప్పటికీ, ఒక భార్య కంటే ఎక్కువ భార్యలను కలిగియుండుటను దేవుడు అనుమతించెను; మత్తయి 19:4-6 చూడండి.) ఈ ధర్మశాస్త్రము ప్రకారము, ఇద్దరు సన్నిహిత బంధుత్వంగల వ్యక్తులతో లైంగిక సంబంధము కలిగియుండుట లేదా వివాహము చేసుకొనుట అనేది **అసభ్యకరం** (లేదా “దుష్టత్వం”).

**వచనము 18.** *ఐదారు సహోదరులను వివాహము చేసుకొనుట.* వావికి సంబంధించి వివాహితుడైనవాడు ఆమెను విడచిపెట్టి తన భార్య **సహోదరిని** వివాహము చేసుకొనుటను నిషేధిస్తూ ఈ వచనము ఈ వరుసను ముగిస్తుంది. అలాంటి వివాహము రెండవ సహోదరి తమ మొదటి భార్యను **పీడిస్తుంది.**[12] అయితే, ఈ నియమము, **ఆమె బ్రదికియుండగా** అను పదసమూహము ద్వార అర్హత పొందుతుంది, అనగా అతని భార్య చనిపోయిన తరువాత అతడు అతని భార్య సహోదరిని వివాహము చేసుకోవచ్చును.

## ఇతర లైంగిక సంబంధములు నిషేధించబడినవి (18:19-23)

**19అపవిత్రతవలన స్త్రీ కడగా ఉండు నప్పుడు ఆమె మానాచ్ఛాదనమును తీయుటకు ఆమెను సమీపింపకూడదు. 20నీ పొరుగువాని భార్యయందు నీ వీర్యస్ఖలనముచేసి ఆమెవలన అపవిత్రత కలుగజేసికొన కూడదు. 21నీవు ఏ మాత్రమును నీ సంతానమును మోలెకు నిమిత్తము అగ్నిగుండమును దాటనీయ కూడదు; నీ దేవుని నామమును అపవిత్రపరచకూడదు, నేను యెహోవాను. 22స్త్రీ శయనమువలె పురుషశయనము కూడదు; అది హేయము. 23ఏ జంతువు నందును నీ స్ఖలనముచేసి దాని వలన అపవిత్రత కలుగజేసికొనకూడదు. జంతువు స్త్రీని పొందునట్లు ఆమె దాని యెదుట నిలువరాదు, అది విపరీతము.**

ఈ అధ్యాయములో కనిపించని భక్తిహీనమైన లైంగిక సంబంధముల జాబితాలో వావితప్పిన చర్యలు ఉన్నాయి, కానీ ఇతర లైంగిక పాపములు కూడా ఖండించబడ్డాయి.

**వచనము 19.** *స్త్రీ కడగా ఉన్నప్పుడు లైంగిక సంబంధములు* (20:18 చూడండి). మునుపు లేవీయకాండము (15:24) లోనున్న ఆజ్ఞను పునరావృతం చేస్తూ **స్త్రీ కడగా ఉన్నప్పుడు** ఆమెతో లైంగిక సంబంధమును దేవుడు నిషేధించెను. అలాంటి కార్యము, ఈ సందర్భములోని నిషేధించబడిన ఇతర చెడ్డ ఆచారముల వలె కాకపోయినప్పటికీ (పొరుగు వాని భార్యతో లైంగిక సంబంధము), ఈ అధ్యాయములో చెప్పబడినటువంటి

ఇతర పాప కార్యములలో ఇది కూడా ఎందుకు చేర్చబడిందో అర్థం చేసుకోగలరు: అన్నిటి తరువాత, ఆచారములో దేవుని చేత ఖండించబడిన లైంగిక చర్య ఉన్నది. ఈ నియమమునకు విధేయత చూపుట ద్వార, ఒక పురుషుడు తన భార్య యెడల ప్రేమ లేదా శ్రద్ధ చూపుతాడు.

**వచనము 20.** *పొరుగువాని భార్యతో లైంగిక సంబంధములు* (20:10 చూడండి). మునుపటి నిషేధము ముందు ఇచ్చిన ఒక నియమము యొక్క పునరావృతం వలె, **పొరుగువాని భార్య**తో లైంగిక సంబంధమును గూర్చిన నియమము లైంగికతకు సంబంధించిన ప్రసిద్ధిగాంచిన ఆజ్ఞను పునరావృతం చేస్తుంది: "వ్యభిచరింపకూడదు" (నిర్గమ. 20:14; ద్వితీ. 5:18).[13] అలాంటి పాపము ఇరు వర్గములను **అపవిత్రము** చేయును; ధర్మశాస్త్రము ప్రకారము అది కూడా మరణ శిక్షయే (ద్వితీ. 22:22).

**వచనము 21.** *విగ్రహారాధన ఆచారములు.* లైంగిక ప్రవర్తనకు సంబంధించిన ధర్మశాస్త్రము వరుస మధ్యలో విగ్రహారాధన ఆచారములను నిషేధించు నియమము చేర్చబడెను: **నీవు ఏ మాత్రమును నీ సంతానమును మోలెకు నిమిత్తము అగ్నిగుండమును దాటనీయకూడదు; నీ దేవుని నామమును అపవిత్రపరచకూడదు** (20:1-5 చూడండి). బహుశా, దీని అర్థం ఇదేమో: "అబద్ధ దేవుడైన మోలెకుకు నీ సంతానమును అర్పించుటవలన దేవుని నామమును నీవు అపవిత్రపరచకూడదు." ఈ నియమము యొక్క ప్రాముఖ్యత దేవుడు తన పేరును మరొకసారి ప్రకటించుటవలన ఒత్తి చెప్పబడింది. ఆయన అద్వితీయ **దేవుడు** గనుక ఆయన ప్రజలు ఆయన మాట విని ఆయనను మాత్రమే ఆరాధించాలి.

అలాంటి నియమము ఆశ్చర్యమును కలిగించదు; మోషే ధర్మశాస్త్రము అనేక చోట్ల మరియు అనేక విధములుగా విగ్రహారాధనను నిషేధిస్తుంది (ఉదాహరణకు, నిర్గమ. 20:1-6 చూడండి). అలాంటి నియమము ఈ సందర్భములో ఎందుకు కనిపిస్తుంది? అన్నది ప్రశ్న. అబద్ధ దేవుడ్ని ఆరాధించుట[14] అనేది ఆ దేవునితో ఆత్మీయ వ్యభిచారం చేస్తున్నదాంతో సమానము (నిర్గమ. 34:15, 16 చూడండి).[15] ధర్మశాస్త్రము ప్రకారము, విగ్రహారాధనకు శిక్ష మరణము!

**వచనము 22.** *స్వలింగులతో లైంగిక సంబంధములు.* స్వలింగ సంపర్కము కూడా ధర్మశాస్త్రము ద్వార నిషేధించబడింది: **స్త్రీ శయనమువలె పురుషశయనము కూడదు.** అలాంటి కార్యము **హేయముగా** (תּוֹעֵבָה, *తోయేబః*) వివరించబడెను. లేవీయకాండము 20:13 ఈ నియమమును పునరావృతం చేస్తుంది, దీని యెడల అవిధేయత చూపినవారు "హేయమైన కార్యము" (*తోయేబః*) చేసితిరి గనుక మరణ శిక్షకు పాత్రులు. ఇది ఖచ్చితంగా యాదృచ్ఛికం కాదు, పాత నిబంధనలో ఒక సమాజం పరిపూర్ణంగా అనైతికంగా చిత్రీకరిచబడినప్పుడు, దాని యొక్క దుస్థితి స్వలింగ సంపర్కపు చర్యల ద్వార ప్రదర్శించబడుతుంది (ఆది. 19 చూడండి).[16] క్రొత్త నిబంధన స్వలింగ సంపర్కుల యొక్క పాత నిబంధన దృక్పథాన్ని ఆమోదిస్తూ, స్పష్టముగా యేమని చెప్తుందంటే, క్రొత్త నిబంధన యుగములో, స్వలింగ సంపర్క చర్యలు ఇంకా పాపమే (రోమా. 1:26, 27; 1 కొరింథీ. 6:9, 10).

**వచనము 23.** *జంతువుతో లైంగిక సంబంధములు* (20:15, 16 చూడండి). చివరకు, ఒక పురుషుడు **ఏ జంతువుతోను** లేదా **జంతువు స్త్రీని పొందునట్లు**[17] దేవుడు

నిషేధించెను - ఈ ఆచారము "పశుప్రాయతగా" పిలువబడింది. అలాంటి పాపము **వక్రబుద్ధి**, దానిలో పాలుపొందిన వ్యక్తిని అది అపవిత్రము చేస్తుంది. "మృగసంయోగముచేయు ప్రతివాడు నిశ్చయముగా మరణశిక్ష నొందవలెను" అని దేవుడు మునుపు చెప్పాడు (నిర్గమ. 22:19; ద్వితీ. 27:21 చూడండి). పశ్చిమ ఆసియాలోని అనేక దేవతల చిత్రాలు జంతువులతో పోలికగా చిత్రీకరిస్తారు అను సత్యము ద్వార కనానీయులు పశుసంయోగామును ఆచరించేవారని అర్థమౌతుంది.[18]

## అవిధేయతకు శిక్ష ఇవ్వబడెను (18:24-30)

**[24]వీటిలో దేనివలనను అపవిత్రత కలుగజేసికొనకూడదు. నేను మీ యెదుటనుండి వెళ్లగొట్టుచున్న జనములు వాటన్నిటివలన అపవిత్రులైరి. [25]ఆ దేశము అపవిత్రత కలది గనుక నేను దానిమీద దాని దోష శిక్షను మోపుచున్నాను. ఆ దేశమందు కాపురమున్న వారిని వెళ్లగ్రక్కి వేయుచున్నది. [26-28]కాబట్టి ఆ దేశము మీకంటె ముందుగానున్న ప్రజలను వెళ్లగ్రక్కివేసిన ప్రకారము మీ అపవిత్రతను బట్టి మిమ్మును వెళ్లగ్రక్కి వేయకుండునట్లు మీరు, అనగా స్వదేశియేగాని మీలో నివసించు పరదేశియేగాని యీ హేయ క్రియలన్నిటిలో దేనిని చేయక, యీ నా కట్టడలను నా విధులను ఆచరింపవలెను. [29]ఎవరు అట్టి హేయ క్రియలలో దేనినైనను చేయుదురో వారు ప్రజలలో నుండి కొట్టివేయబడుదురు. [30]కాబట్టి మీకంటె ముందుగా నున్నవారు అనుసరించిన ఆ హేయమైన ఆచారములలో దేనినైనను అనుసరించుటవలన అపవిత్రత కలుగజేసికొన కుండునట్లు నేను మీకు విధించిన విధిననుసరించి నడుచు కొనవలెను. నేను మీ దేవుడనైన యెహోవాను.**

నిషేధించబడిన లైంగిక సంబంధములను గూర్చిన సందేశము, దేవుని ప్రజలను తాను అప్పగించిన ఆదేశాలను పాటించుటకు చాల మంచి కారణం ఇస్తూ ముగుస్తుంది. వారు అవిధేయులైతే, వారు శిక్షింపబడతారు! (20:22-24 చూడండి.)

సారంశముగా, ఆయన చెప్పిన పాప కార్యములలో ఆయన ప్రజలు పాలుపొందకూడదని దేవుడు ఎందుకు చెప్పాడంటే వారు స్థిరపడు ప్రదేశములోని ప్రజలు ఈ హేయకరమైన పాపములు చేసారు గనుక భూమి "వారిని వెలివేసింది." ఇశ్రాయేలీయులు వారి హేయకరమైన కార్యములను ఆచరిస్తే, అప్పుడు వారు కూడా అదే శిక్షను అనుభవిస్తారు: వారిని కూడా భూమి "వెలివేస్తుంది."

**వచనము 24.** దేవుని యొక్క ముగింపు వాదము, ఆయన నిషేధించిన కార్యములను చేయుటను గూర్చిన హెచ్చరికతో ప్రారంభమౌతుంది. ఎందుకు? ఇశ్రాయేలీయులు స్థిరపడు ప్రదేశపు ప్రజలు - దేవుడు వారి (ఇశ్రాయేలీయుల) యెదుటనుండి వారిని (కనానీయులను) **బయటకు పంపించివేస్తున్న** పనిలో ఉన్న ప్రజలు - ఈ హేయకరమైన చర్యల ద్వార **అపవిత్రము చేయబడ్డారు.**

**వచనము 25.** కనానీయుల యొక్క హేయకరమైన ఆచారముల యొక్క ఫలము ఏమనగా వారు నివశించిన **దేశము అపవిత్రముగా మారెను.** ఈ కారణముచే, దేవుడు ఆ దేశముపై **శిక్షను రప్పించెను.** "శిక్ష"గా (עָוֹן, *'అవాన్*) అనువదించబడిన హెబ్రీ పదము

అక్షరార్థంగా "దోషము" అని అర్థం. "శిక్ష" అను అనువాదము "దోషము" యొక్క పర్యవసానములను ఒత్తి చెప్తుంది, ఈ వచనము యొక్క ఒక్కాణం కూడా అదే.

దేవుని ధర్మశాస్త్రము ప్రకారము, అపవిత్రతకు శిక్షగా, **ఆ దేశమందు కాపురమున్న వారిని వెళ్లగ్రక్కి వేయుచున్నది.** భూమి ఇక్కడ వ్యక్తిగా చెప్పబడింది మరియు అది సజీవముగా ఉన్నట్లుగా వ్యవహరిస్తుంది. ఈ ఊహాచిత్రము ప్రకారముగా, దానిలో నివసించే ప్రజల భయానక లైంగిక పాపములవలన భూమి అపవిత్రపరచబడి, కడుపులో త్రిప్పునట్లుగా ఉండి ఫలితముగా దానిలో నివసించే ప్రజలను అది వాంతి చేసుకొనెను.

వచనములు 24 మరియు 25 దేవుడు ఈ శాసనమును ఇచ్చిన నలభై సంవత్సరముల తరువాత జరిగిన ఇశ్రాయేలీయులు కనాను ఆక్రమణను ఊహిస్తుంది. ఆ సమయములో, ఇశ్రాయేలీయులు ఆ భూమిని జయించి దాని నివాసులను (చాలావరకు) వెళ్ళగొట్టారు లేదా చంపివేసారు. కనానీయులు తమ పాపమును ప్రదర్శించినటువంటి దేశము నుండి వారిని వెళ్లగొట్టుటకు ఇశ్రాయేలీయులను దేవుడు ఒక ఆయుధముగా ఉపయోగించుకొన్నాడు.

**వచనములు 26-28.** దేవుడు తన సందేశమును ఇశ్రాయేలీయులకు అన్వయించెను, అతని ప్రజలు అతని నియమాలను పాటించాలని చెప్పెను, అదే సమయములో ఆయన వివరించినటువంటి **హేయకరమైన** పనులు చేయకూడదని హెచ్చరించెను. వారి మధ్యలో నివసించు ఇశ్రాయేలీయులు మరియు పరదేశులు ఈ నియమాలకు లోబడియుండవలెను.

**భూమి** దాని నివాసుల హేయమైన పాపముల చేత మునుపు **అపవిత్రము** చేయబడినదని పునరావృతం చేయబడిన తరువాత, ఇశ్రాయేలీయులు లైంగిక ప్రవర్తనలో పాల్గొనినట్లైతే వారికి వచ్చు పర్యవసానములను దేవుడు చెప్పాడు. వారికి ముందు నివసించినటువంటి జనములను **దేశము బయటకు వెళ్లగ్రక్కెను.** మరో మాటల్లో, భూమిని అపవిత్రపరచిన దోషముల ద్వార వారు నేరారోపణ చేయబడితే, వారు భూమినుండి తీసివేయబడుటను దేవుడు చూచును. కనాను నుండి ఇతరుల బయటకు వెళ్లగ్రక్కబడుటకు వారు కారణమైనప్పటికీ, వారు దేవుని మాటను ఆలకించని యెడల వారు కూడా తొలివేయబడతారు.

**వచనము 29.** అప్పుడు హెచ్చరిక వ్యక్తిగతమగుతుంది. సందేశము కేవలము రాజ్యమునకు మాత్రమే కాదు గానీ (దాని పరిశుద్ధంగా ఉంచుటకు) దేవుని పరిశుద్ధ రాజ్యములో ఉన్నటువంటి ప్రతి వ్యక్తికి కూడా. ఈ **హేయక్రియలలో దేనినైనను** ఎవరైనను చేసినయెడల **వారు ప్రజలనుండి కొట్టివేయబడుదురు.** అతడు శిక్షలలో కష్టమైన శిక్షకు పాత్రుడగుతాడు, బహుశా దేవుని చేతిలో మరణము లేదా దేవుని ప్రజల ద్వార బహిష్కరణ.[19]

**వచనము 30.** చివరి హెచ్చరికలో, అపవిత్రతకు దారితీసే ఇతర భిన్నమైన ఆచారములను పాటించకూడదని ఇతర రాజ్యముల వలె **హేయమైన ఆచారములలో దేనినైనను** చేయకూడదను దేవుని ఆజ్ఞను ఇశ్రాయేలీయులు వినాలి. దేవుడు తన యొక్క గుర్తింపును వారికి జ్ఞాపకము చేయుట ద్వార ఈ నియమమును ఆయన ఒత్తి చెప్పాడు: **నేను మీ దేవుడనైన యెహోవాను.** ఆయన ప్రజలను నడిపించు ప్రత్యక్షమగు

ప్రభువైన దేవుని మార్గములను ఎవరు తిరస్కరించగలరు? ఆయన హెచ్చరికలను ఎవరు తృణీకరించగలరు?

ఈ పాఠములో బోధించబడిన ప్రధానమైన Richard N. Boyce ద్వార ఈ మాటలలో వర్ణించబడింది: "పరిశుద్ధ దేవునికి పరిశుద్ధ ప్రజలు అవసరం. పరిశుద్ధ స్థలములో మాత్రమే కాదు గాని . . . పడక గదిలో కూడా."[20] దేవుని ఆచార నియమాలను పాటిస్తే సరిపోదు; జీవితములోని ప్రతి అంశములో, లైంగిక ప్రవర్తనలో సహా వారు పరిశుద్ధంగా, ప్రత్యేకముగా ఉండాలని ఇశ్రాయేలీయులు నేర్చుకోవాలి. నేడు దేవుని ప్రజలు అదే పాఠమును నేర్చుకోవాలి.

## అన్వయము

### క్రొత్త నిబంధనలో నిషేధించబడిన లైంగిక సంబంధములు (అధ్యా. 18)

సాధారణంగా, క్రొత్త నిబంధనలోని లైంగిక సంబంధమును గూర్చిన బోధన, పాత నిబంధనలోని బోధనకు సమానముగా ఉంది. యేసు ఎదుర్కొనిన వ్యభిచారములో పట్టబడిన స్త్రీ (యోహాను 8:1-11), వ్యభిచారము క్షమించబడు పాపమే గాని మరణము కాదు అని చూపించినప్పటికీ, వ్యభిచారమనేది (కనీసం వివాహితుడైన ఒకనితో అక్రమ సంబంధము) పాపముగానే[21] గుర్తించబడింది.

"జారత్వము" సహజముగా "అపవిత్రముగా" లేదా "అనైతికము"గా NASBలో అనువదించబడెను, క్రొత్త నిబంధనలో కూడా నిషేధించబడెను.[22] "జారత్వము" అనగా వివాహము కాని ఇద్దరి వ్యక్తుల మధ్య లైంగిక సంబంధముగా నిర్వచించబడుతుంది; కాని "జారత్వము"గా πορνεία (*పోర్నీ యా*), అనువదించబడిన గ్రీకు పదము బహుశా విస్తృతమైన అర్థము కలిగియుంటుంది మరియు అక్రమ లైంగిక సంబంధమును సూచిస్తుంది. సాధరణంగా క్రొత్త నిబంధన వాక్యభాగాలు మోహమును మరియు అశ్లీల ప్రవర్తనను ఖండిస్తుంది.[23]

స్త్రీల మరియు పురుషుల యొక్క స్వలింగ సంపర్కమనునది తప్పు అని కూడా క్రొత్త నిబంధన గ్రంథము స్పష్టముగా తెలియజేస్తుంది (రోమా. 1:26, 27; 1 కొరింథీ. 6:9, 10). అయితే, వావి లేదా పశుప్రాయతకు సంబంధించి ప్రత్యేకమైన ఆజ్ఞలు ఏవియు లేవు. వావి అనునది సూత్రప్రాయముల ద్వార ఖండించబడినది, ఫిలిప్పు భార్యను వివాహము చేసుకొనిన హేరోదును యోహాను ఖండించుట ద్వార (మత్తయి 14:3, 4), మరియు తండ్రి భార్యతో అక్రమసంబంధము కలిగిన వ్యక్తిని కొరింథీ పట్టణములో పౌలు ఖండించుట ద్వార (1 కొరింథీ. 5:1). బహుశా, క్రొత్త నిబంధన గ్రంథములో స్పష్టముగా నిషేధించబడని పాత నిబంధన యొక్క లైంగిక పాపములు, *శృంగార* (*పోర్నీ యా*)లో నిషేధములో చేర్చబడెను. రెండు నిబంధనలలోని స్పష్టమైన ఆదర్శం ఏమనగా లైంగిక సంబంధమనేది ఒక వ్యక్తికి ఆయన భార్యకు మాత్రమే పరిమితం కావలసి ఉంటుంది.

కొన్నిసార్లు క్రొత్త నిబంధన గ్రంథము కోరిన నీతి పాత నిబంధన గ్రంథము కంటే ఎక్కువ అని చెప్పబడుతుంది. వివాదాస్పదం ఏమనగా క్రొత్త నిబంధన గ్రంథము మోహమును నిషేధిస్తుంది, ధర్మశాస్త్రము కొన్ని లైంగిక కార్యములను ఖండిస్తుంది

(లైంగిక కార్యములకు పాల్పడునట్లు చేయు మోహము ఆలోచనలను నిషేధిస్తుంది). ఈ ఆలోచన యేసు మత్తయి సువార్త 5:27, 28లో చేసిన బోధనపై ఆధారపడుతుంది: "వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును." మోషే ధర్మశాస్త్రముతో బట్టి చూస్తే యేసు బోధన దానికి విరుద్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది, కాని మోషేకు మరియు యేసు మధ్య విరుద్ధం లేదు. అది యేసుకు మరియు ధర్మశాస్త్రోపదేశకులకు మధ్యన ఉన్నది. ఆయన ఇలా చెప్పాడు, ". . . మాట మీరు విన్నారుగదా," . . . అని చెప్పాడు గాని "మోషే చెప్పాడు . . ." అని చెప్పలేదు. తదుపరి, వ్యభిచారము చేయుట తప్పైనట్లుగా, స్త్రీని మోహపు చూపు చూడడం కూడా తప్పని పాత నిబంధన గ్రంథము బోధిస్తుంది. నీ పొరుగువాని భార్యను ఆశించకూడదని పది ఆజ్ఞలలో బోధించబడెను (నిర్గమ. 20:17; ద్వితీ. 5:21), మరియు ఆశించుట అనేది మోహముతో సమానము. యేసు మోహమును గూర్చి మాట్లాడడం క్రొత్త కాదు, అది ధర్మశాస్త్రము యొక్క పునఃప్రకటన, సరైన పద్ధతిలో అర్థం చేసుకొనబడింది.

పాత నిబంధన గ్రంథములో మరియు క్రొత్త నిబంధన గ్రంథములో నిషేధించబడిన లైంగిక సంబంధములు మధ్య వ్యత్యాసము ఒకవేళ ఉన్నది అంటే అది కూడా చాల తక్కువ అని చెప్పి ముగించవచ్చును. అందువలన, మోషే ధర్మశాస్త్రము ద్వార నిషేధించబడిన ఏ విధమైన లైంగిక చర్యయైనను అది క్రీస్తు చేత కూడా ఖండించబడింది అని ఊహించవచ్చును.

## ఐగుప్తు దేశము ప్రకారము కాదు లేదా కనాను దేశ ప్రకారము కాదు (18:3)

"మీరు నివసించిన ఐగుప్తు దేశాచారముల చొప్పున మీరు చేయకూడదు; నేను మిమ్మును రప్పించుచున్న కనాను దేశాచారములచొప్పున మీరు చేయకూడదు; వారి కట్టడలను బట్టి నడవకూడదు" (18:3) అని యెహోవా ఇశ్రాయేలీయులతో చెప్పెను. దేవుని ప్రజలు వారు వచ్చిన ప్రజల వలెను లేదా వారు వెళ్లుచున్న ప్రజల వలెను ఉండకూడదు. వారు ఇతరులందరికంటెను వేరుగా ఉండాలి - "స్వకీయ" సంపాద్యము (నిర్గమకాండము 19:5). వారు యెహోవాను గైకొంటే, "ప్రతి యొక్కరు చేస్తున్నారు" అని చెప్పి తమ ప్రవర్తనను గూర్చి వారు సాకులు చెప్పుటకు ప్రయత్నించలేదు.

ఈ నూతన యుగములో, క్రీస్తు సంఘము ఆత్మీయ ఇశ్రాయేలు (1 పేతురు 2:9, 10). భౌతిక ఇశ్రాయేలీయులవలె, ప్రపంచములో జరిగేవాటిని చేయడానికి లేదా ప్రపంచ విధులను ఆచరించడానికి కాదు సంఘము పిలువబడింది. క్రైస్తవులు మిగతావారి కంటే ప్రత్యేకముగా ఉండాలి, "ఈ లోక మర్యాదను అనుసరించక" (రోమా. 12:2) మరియు "లోకసంబంధులు కాక" (యోహాను 17:16). దేవుని ప్రజలు "ఇహలోక మాలిన్యమునంటకుండ" ఉండాలి (యాకోబు 1:27). ప్రపంచమును గూర్చి, నేడు ప్రభువు మనతో చెప్పుచున్నదేమనగా, "కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైనదానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు" (2 కొరింథీ. 6:17).

క్రైస్తవులముగా, ఎలా జీవించాలను అనేకమైన ప్రశ్నలను ఎదుర్కొనుచున్నాము. ఈ ప్రశ్నలను సమాధానములను వెదుకుచుండగా, మనము ప్రభువుపైపు చూడాలి. మన దేశ ఆచారముల ప్రకారము నడువకూడదు. “ఐగుప్తు” లేదా “కనాను” “ఆచారములను” బట్టి నడువకూడదు, దేవుని వాక్యము ఆయన ప్రజలను నడిపించాలి.

---

సూచనలు

[1]R. K. Harrison said that this treaty pattern can be seen “especially in the book of Deuteronomy” (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill: Inter-Varsity Press, 1980], 184). These treaties are described and discussed in Gordon Wenham, “Covenants and Near Eastern Treaties,” in *Eerdmans' Handbook to the Bible*, ed. David Alexander and Pat Alexander (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 198-99. [2]బైబిల్ యొక్క నియమాలకు మరియు హిత్తీయుల ఒప్పందముల మధ్య సారుప్యత బైబిల్ పత్రాలను పురాతనత్వం ప్రదర్శించేందుకు ఉపయోగించబడింది. వివాదము ఏదనగా, బైబిల్ పుస్తకాలు రెండవ సహస్రాబ్ది హిత్తీయుల ఒప్పందముల నమూనాను అనుసరిస్తున్నట్లైతే, క్రీ.పూ ఆరవ లేదా ఐదవ శతాబ్దంలో వచ్చిందని చెప్పుటకంటే (documentary సిద్ధాంతమును నమ్మి దానిని అంగీకరించువారి వలె) క్రీ.పూ రెండవ సహస్రాబ్దిలో వచ్చిందని చెప్పడం మేలు. [3]John M. Sprinkle, “Sexuality, Sexual Ethics,” in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 747. [4]ఏ జాతులలోనైన సంకరణ అనేది హానికరము, ఒకే విధమైన జంతువులమధ్య లేదా మానవుల మధ్య లైంగిక సంబంధము మాంద్యతగల జన్యువులను ఆధిపత్యంగా మారుస్తుంది, కలయిక ద్వార సంతానముపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. ఉదాహరణకు, మానవులలో, వావి లైంగిక సంబంధము ద్వార పుట్టిన బిడ్డలలో చాల త్వరగా చనిపోవు ప్రమాదంలో ఉంటారు మరియు శారీరక వైకల్యములను మరియు మానసిక శక్తుల నిర్బంధమునకు లోనగుటకు పది రెట్లు అవకాశం ఉంటుంది. (Edward Osborne Wilson, *Consilience: The Unity of Knowledge* [New York: Alfred A. Knopf, 1998], 189.) [5]“అతనిది” అనుటకు అక్షరార్థంగా “అతని శరీరములోనిది అని అర్థం.” [6]ఒకని అత్తతో లైంగిక సంబంధము కలిగియుండుట కూడా నిషేధించబడింది (ద్వితీ. 27:23). [7]ఇది Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 255-56లో చర్చించబడింది. బహుశా భార్యభర్తలకు కుమారుడు జన్మించిన తరువాత భర్త చనిపోయిన పరిస్థితిని వాక్యభాగము ఊహిస్తుంది. భార్య తిరిగి వివాహము చేసుకొంటుంది మరియు ఆమె తన కుమారుడను తన తండ్రి కుటుంబములో విడచిపెట్టి తన క్రొత్త భర్తతో జీవించుటకు వెళ్తుంది. తన రెండవ భర్త ద్వార ఆమె కుమార్తెకు జన్మనిస్తుంది; ఈ కుమార్తె ఆమె కుమారిడికి సగము సోదరి అవుతుంది మరియు మరొక గృహములో పెంచబడుతుంది. తన మొదటి వివాహము ద్వార పుట్టిన కుమారుడు కుమారుడు ఆమె కుమార్తెను వివాహము చేసుకొనకూడదు. [8]Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 318. [9]Don DeWelt, *Leviticus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 300. బైబిల్లో అనేకమైన వివాహములు పురుషుడు మరియు అతని అత్త లేదా అలాంటి సంబంధము కలిగియున్న వారితో వివాహములు చాల ఉన్నాయి అని DeWelt చెప్పాడు: మోషే తండ్రియైన అమ్రాము తన మేనత్తయైన యోకెబెదును పెండ్లి చేసుకొనెను (నిర్గమ. 6:20); నాహోరు మేనకోడలైన మిల్కాను వివాహము చేసుకొనెను (ఆది. 11:29); మరియు ఒత్నీయేలు

తన మేనకోడలైన అక్సాను వివాహము చేసుకొనెను (యెహో. 15:17; న్యాయాధి. 1:13). (Ibid.) మేనకోడలుకు బదులుగా, అక్సా ఒత్నీయేలు యొక్క పినతండ్రి కుమార్తె. [10]"లేవిరైట్" లాటిన పదమైన *లెవిర్*, నుండి వస్తుంది, అనగా "భర్త సహోదరుడు" (లేదా "బావ). లేవిరైట్ నియమము ఎలా పనిచేసెను అనుటకు ఒక ఉదాహరణ రూతు పుస్తకములో కనిపిస్తుంది.

[11]బాప్తిస్మమిచ్చు యోహాను "ఆమెను ఉంచుకొనుట న్యాయమా?" (మత్తయి 14:4) అని అడుగుటకు దారితీసిన "అతని సహోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను" (మత్తయి 14:3) హేరోదు అంతిప వివాహము చేసుకొనినప్పుడు ఈ ఆజ్ఞ తృణీకరించబడింది. ఈ నియమమును తృణీకరించిన విధానమును బట్టి హేరోదు నేరారోపణ చేయబడెను గనుక వావి నేరారోపణ చేయబడ్డాడు. [12]యాకోబు రాహేలు మరియు లేయా అను ఇద్దరి సోదరులను వివాహము చేసుకొనెను. ఒక వ్యక్తి ఇద్దరిని వివాహము చేసుకొనినప్పుడు వచ్చు వివాహమును వారు ఎదుర్కొన్నారు (ఆదికాండము 29; 30). [13]మోషే ధర్మశాస్త్రము ప్రకారముగా, "వ్యభిచారము" అనగా వేరొక వ్యక్తి భార్యతో లైంగిక సంబంధము. వివాహము కాని స్త్రీతో అక్రమ సంబంధమును గూర్చి "వ్యభిచారము" అని చెప్పబడలేదు. [14]C. F. Keil మరియు F. Delitzsch ఈ వచనముపై ఈ పదములతో వారు వ్యాఖ్యానములను చెప్పారు "శారీరక దుర్నీతికి ఆత్మీయ వ్యభిచారమునకు మధ్య సంబంధం ఉంది" (C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959], 416). [15]ఇశ్రాయేలీయులు తమ సంతానమును మోలెకుకు అర్పించినప్పుడు వారి పిల్లలను అగ్నిని దాటించవలసిన అవసరం లేదని వాక్యభాగంలో స్పష్టముగా చెప్పబడలేదు, మరొక అనువాదము ఏమనగా సంతానమును మోలెకుకు ఇచ్చుట ద్వార వారు వేశ్యలుగా సేవ చేస్తారు అని సూచిస్తుంది. Jacob Milgrom ఈ అనువాదమును చెప్పి అదనపు మాటలను జతపరచెను, ఇశ్రాయేలీయుల పొరుగువారు చేస్తున్న పిల్లల త్యాగాలకు బహుశా ఇది సాధారణ సూచనగా ఉంది (cf. II రాజులు 3:27) (Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon [Nashville: Abingdon Press, 1971], 79). [16]ఆదికాండము 19 దుష్ట పట్టణమైన సొదొమ నాశనమగుటకు ముందు ఆ పట్టణమును వీక్షిస్తున్న ఇద్దరు దేవదూతలను గూర్చి చెప్తుంది. ఆ పట్టణపు పురుషులు ఇంటిని చుట్టుముట్టి వారు వారిని "కూడునట్లు" ఆ ఇద్దరిని వెలుపలకు తీసుకొనిరమ్మని కోరారు (ఆది. 19:5; KJV). "కూడుకొను" అను మాటను NASB "కలయిక" అని సరైన పద్ధతిలో అనువదించెను. NIVలో "లైంగిక సంబంధము" అని మరింత స్పష్టముగా అనువదించబడింది. సొదొమ పురుషులు స్వలింగ సంపర్కములను ప్రదర్శించలేదు గాని వారు కేవలము సందర్శకులను పరిచయం చేసుకోవాలని కోరారని వాదించబడుతుంది. Sprinkle చెప్పినట్లుగా, ఈ వాదనకు ఎటువంటి తెలివైన న్యాయం లేదు. (Sprinkle, 748.) [17]"జోడు" అను పదము హెబ్రీ పదమైన רָבַע (*రబ*)ను అనువదిస్తుంది, అనగా "పండుకొనుట" అని అర్థము. [18]Sprinkle, 749. [19]మరొక సాధ్యమైన అనువాదము ఏమనగా "వెళ్లగొట్టబడుట" అనగా పిల్లలను విడిచిపెట్టకుండా (కనకుండా) చనిపోవుట; అందువలన అతని పేరు ఇశ్రాయేలీయుల నుండి "కొట్టివేయబడుతుంది." ఈ అధ్యాయములో మాట్లాడబడిన అనేక పాపముల యొక్క వెల మరొక చోట మరణ శిక్షగా చెప్పబడుతున్నదని మనం గమనించుకోవాలి. [20]Richard N. Boyce, *Leviticus and Numbers*, Westminster Bible Companion (Louisville: Westminster John Knox Press, 2008), 65.

[21]మత్తయి 5:27; 19:18; రోమా. 2:22; 13:9; 1 కొరింథీ. 6:9; హెబ్రీ. 13:4; యాకోబు 2:11 చూడండి. [22]అపొస్తలుల కార్యములు 15:20, 29; 1 కొరింథీ. 5:1; 6:18; గలతీ. 5:19; ఎఫెసీ. 5:3; కొలస్సీ. 3:5; 1 థెస్స. 4:3 చూడండి. [23]ఉదాహరణకు, గలతీయులకు 5:19 మరియు ఎఫెసీయులకు 5:3 "అపవిత్రతను" "మరియు శృంగారమును" నిషేధిస్తుంది.